నమస్తే తెలంగాణ
నిజామాబాద్
5 | నిజామాబాద్, ఆదివారం 24 మార్చి 2024 | NIZAMABAD

లక్కీ విజిటర్ డ్రా తీస్తున్న నిర్వాహకులు

ఓ కంపెనీ స్టాల్ వద్ద వివరాలు తెలుసుకుంటున్న సందర్శకులు

- నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ఆధ్వర్యంలో ఏర్పాటు
- పాత కలెక్టరేట్ మైదానంలో రెండురోజులపాటు నిర్వహణ
- తరలివచ్చిన రియల్ ఎస్టేట్ కంపెనీలు, డెవలపర్లు
- తక్షణ రుణ సదుపాయం కల్పించిన బ్యాంకర్లు
- ప్రదర్శనలో 23 స్టాళ్ల ఏర్పాటు.. పెద్ద సంఖ్యలో సందర్శించిన ప్రజలు

స్టాళ్ల వద్ద సందర్శకుల సందడి

ప్రాపర్టీ షో అదుర్స్

గ్రాండ్ సక్సెస్

ఖలీల్ వాడి, మార్చి 23 : నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ఆధ్వర్యంలో రెండురోజులపాటు నిర్వహించిన ప్రాపర్టీ షో శనివారం ముగిసింది. జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానంలో ఏర్పాటు చేసిన ప్రాపర్టీ షోకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. నిజామాబాద్, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ డెవలపర్స్, రియల్ ఎస్టేట్ కంపెనీలతోపాటు బ్యాంకులు ఒకే వేదికపైకి తరలిరాగా..23 స్టాళ్లను ఏర్పాటు చేశారు. శుక్ర, శని వారాలు స్టాళ్ల వద్ద సందర్శకులతో సందడి నెలకొంది. ప్రాపర్టీ షోలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రజలు నిశితంగా పరిశీలించారు. హైదరాబాద్, నిజామాబాద్ ప్రాంతాలకు చెందిన ప్రాపర్టీలు, చదరపు అడుగుకు ఉన్న ధరలతోపాటు రుణ సదుపాయం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిజామాబాద్ – హైదరాబాద్ మార్గంలో చేపడుతున్న పలు నిర్మాణ రంగ ప్రాజెక్టుల్లో మధ్య తరగతి వర్గాలకు అందుబాటులో ధరలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. స్టాళ్లలో ఇంటీరియల్ డెకరేషన్, ఇతరత్రా స్టాళ్లను ఆసక్తిగా పరిశీలించారు. నూతన ఇండ్ల నిర్మాణం, అపార్ట్‌మెంట్లకు సంబంధించిన వివరాలను ఆయా కంపెనీల ప్రతినిధులను అడిగి తెలుసుకొన్నారు. అందుబాటు ధరలో ఉన్న ఆస్తులను కొనుగోలుకు ఆసక్తి కనబర్చారు. రాష్ట్రంలో హైదరాబాద్ సహా అనేక పట్టణాలు, నగరాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. రియల్ రంగంలో అనేక కంపెనీలు చేపడుతున్న ప్రాజెక్టులు, ప్రముఖ నిర్మాణ రంగ కంపెనీలను ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చి, ఇంతటి అద్భుతమైన కార్యక్రమం చేపట్టిన 'నమస్తే తెలంగాణ', 'తెలంగాణ టుడే'ను సందర్శకులు అభినందించారు. నగర వాసులకు ఇలాంటి కార్యక్రమాలతో దూర, వ్యయభారం తప్పుతుందన్నారు. వినూత్న ఆలోచనలతో సరికొత్త కార్యక్రమాలను చేపడుతున్న 'నమస్తే తెలంగాణ' భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని వారు ఆకాంక్షించారు. గతంలో ఆటో షో , ప్రాపర్టీ షో వంటి కార్యక్రమాలను ఇదే వేదికగా ఘనంగా నిర్వహించి, ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూర్చారని గుర్తుచేశారు. కార్యక్రమంలో నమస్తే తెలంగాణ బ్రాంచ్ మేనేజర్ గడ్డి ధర్మరాజు, బ్యూరో చీఫ్ జూపల్లి రమేశ్, ప్రకటనల విభాగం మేనేజర్ శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

కస్టమర్లకు ఇండ్లు, స్థలాల గురించి వివరిస్తున్న వివిధ సంస్థల ప్రతినిధులు

సబ్సిడీతో సోలార్ ఉత్పత్తులు..

అన్నిరకాల సోలార్ ప్రొడక్ట్స్ అందుబాటులో ఉన్నాయి. టాటా సోలార్, పవర్ గ్రిడ్ సిస్టమ్, పీఎమ్ సూర్య ప్రాజెక్ట్ కింద సోలార్ సిస్టమ్ తదితర వాటిని అందుబాటులో ఉంచాం. సోలార్ సిస్టమ్‌కు సబ్సిడీ సదుపాయం కూడా ఉన్నది. అక్షయ ఎంటర్‌ప్రైజెస్‌ను తెలంగాణలోని ఆరు జిల్లా ల్లో ఏర్పాటు చేశాం. త్వరలోనే నిజామాబాద్‌లో ప్రారంభిస్తాం.

- భరత్ చంద్రాగౌడ్, మేనేజింగ్ డైరెక్టర్, అక్షయ ఎంటర్‌ప్రైజెస్

40 ప్రాజెక్ట్స్ అందుబాటులో ఉన్నాయి

హైదరాబాద్‌లో 40 ప్రాజెక్ట్స్ అందుబాటులో ఉ న్నాయి. 2బీహెచ్‌కే, 3బీహెచ్‌కే ఫ్లాట్‌లు రూ.35 లక్షల నుంచి రూ.1.60 కోట్ల వరకు అందుబాటులో ఉన్నాయి. విశాలమైన పార్కులు, అపార్ట్‌మెంట్లు అందుబాటులో ఉన్నాయి.

- ఎస్. సునీల్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, మోడీ ప్రాపర్టీస్

114 డూప్లెక్స్ విల్లాలు రెడీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ బైపాస్‌కు దగ్గరలో గేటెడ్ కమ్యూనిటీ 114 డూ ప్లెక్స్ విల్లాస్ అందుబాటులో ఉన్నాయి. సిటీకి దగ్గరగా అన్ని వసతులతో జీప్లస్1 అనుమతితో సిద్ధంగా ఉన్నాయి.

- వైష్ణవి, ఎండీ, శ్రీ వేంకటేశ్వర కన్‌స్ట్రక్షన్

మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో..

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ బైపాస్‌కు సమీపంలో అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్న 2బీహెచ్‌కే,3బీహెచ్‌కే ఫ్లాట్‌లు తక్కువ ధరలో అందుబాటులో ఉన్నాయి. 2బీహెచ్‌కే రూ.40లక్షల నుంచి రూ.45 లక్షలు,3బీహెచ్‌కే రూ.50 లక్షల నుంచి రూ.55 లక్షల వరకు అందుబాటులో ఉన్నాయి.

- సంతోష్‌రెడ్డి, ఎండీ, సంతోష్ డెవలపర్స్

రెడీ టు ఆక్యుపై..

ఎన్‌హెచ్ 44 పక్కన తూప్రాన్‌కు దగ్గరలో విశాలమైన వాతావరణంలో డీటీసీపీ, హెచ్‌డీఏ లేఅవుట్, రెరాకు సంబంధించిన అన్ని అనుమతులు ఉన్నాయి. కొనుగోలుకు ప్లాట్లు సిద్ధంగా ఉన్నాయి.

- దత్తా జాదవ్, మార్కెటింగ్ డైరెక్టర్, భూమిస్పేస్

అంతర్జాతీయ స్థాయి ఫర్నిచర్

మా దగ్గర అన్ని రకాల హోమ్ అప్లయెన్స్ అందుబాటులో ఉన్నాయి. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు కలిగిన ఫర్నిచర్ అతి తక్కువ ధర ల్లో లభిస్తున్నాయి. మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉన్నాయి.

- రఘుధీర్‌రెడ్డి, ఎండీ, రాయల్ ఓక్

తక్కువ వడ్డీకే రుణాలు..

గృహ అవసరాలకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తక్కువ సమయంలోనే రుణాలు అం దిస్తున్నది. త క్కువ వడ్డీతో రుణాలు ఇస్తున్నాం. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- నీరజ్ కుమార్,అసిస్టెంట్ మేనేజర్, యూబీఐ బ్యాంక్

8.26 ఎకరాల్లో 101 విల్లాలు

మేడ్చల్ దగ్గర గుండ్లపోచంపల్లిలో విల్లాస్, ప్లాట్లు అందుబాటులో ఉన్నాయి. సుమారు 8.26 ఎకరాల్లో 101 విల్లాలు నిర్మించాం. సామాన్యులకు అందుబాటు ధరలో, చక్కని ఆహ్లాదకర మైన వాతావరణంతో రెడీగా ఉన్నాయి.

- రజనీకాంత్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, సన్‌యుగ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్

20ఏండ్ల అనుభవం.. నాణ్యమైన అపార్టుమెంట్లు

నిజామాబాద్‌లోని అశోకా బిల్డర్స్ 20 ఏండ్లుగా తక్కువ ధరలతో నాణ్యమైన అపార్ట్‌మెంట్లను ప్రజలకు అందిస్తున్నది. ప్రస్తుతం ఐదు ప్రాజెక్టులు అందుబాటులో ఉన్నాయి. 2బీహెచ్‌కే, 3బీహెచ్‌కే ఫ్లాట్లు, ఇండిపెండెంట్ ఇండ్లు అందుబాటులో ఉన్నాయి.

- అశ్విన్‌రెడ్డి, మేనేజర్, శ్రీ అశోక బిల్డర్స్

సుచిత్రలో గేటెడ్ కమ్యూనిటీ..

హైవేకు దగ్గరగా సుచిత్ర సెంటర్‌లో గేటెడ్ కమ్యూనిటీ 2బీహెచ్‌కే, 3బీహెచ్‌కే ఫ్లాట్‌లు అందుబాటు ధరలతో రెడీగా ఉన్నాయి. రూ.80 లక్షల నుంచి రూ.1.5 కోట్ల వరకు ధర పలుకుతున్నాయి.

- షణ్ముఖ, సేల్స్ మేనేజర్, సీత షల్టర్స్

విశాలమైన రోడ్లతో..

జహీరాబాద్‌లో ఉన్న అతిపెద్ద డెవలపర్స్ వల్లేరు డెవలపర్స్. అన్ని అనుమతులతో ఓపెన్ ప్లాట్లు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. విశాలమైన రోడ్లు, ఆహ్లాదకర మైన వాతావరణంతో కూడిన ప్లాట్లు ప్రజలకు అందుబాటు ధరలలో లభిస్తున్నాయి.

- భీమప్ప, మార్కెటింగ్ డైరెక్టర్, వల్లేరు డెవలపర్స్

వామపక్షాల ఆందోళన

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సీబీఐ, ఈడీ, ఐటీ సంస్థల దాడులతో ప్రతిపక్షాలను గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నదని వామపక్షనాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. కేంద్ర వైఖరిని నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్ వద్ద మోదీ ప్రభుత్వ దిష్టిబొమ్మను శనివారం దహనం చేశారు. - ఖలీల్‌వాడి, మార్చి 23

కానిస్టేబుల్ ఇంటికి కన్నం

నగరంలో పట్టపగలే చోరీ

8 తులాల బంగారం, 20 తులాల వెండి అపహరణ

వినాయక నగర్, మార్చి 23: నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం పట్టపగలే చోరీ జరిగింది. ఓ కానిస్టేబుల్ ఇంటికి కన్నం వేసిన దుండగులు బంగారం, వెండి ఆభరణాలతోపాటు రూ. 29వేల నగదును దోచుకుపోయారు. సౌత్ రూరల్ సీఐ ఎన్.సురేశ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గూపన్‌పల్లి గ్రామంలో నివాసం ఉంటున్న సాయన్న జాన్కంపేట్‌లోని ట్రైనింగ్ సెంటర్‌లో గార్డుగా డ్యూటీ చేస్తున్నాడు. రోజు మాదిరిగా శనివారం ఉదయం 10 గంటల ప్రాంతంలో డ్యూటీకి వెళ్లగా.. ఆయన భార్య ఊరికి వెళ్లింది. ఇంటికి తాళం వేసి ఉండడాన్ని గమనించిన దుండగులు తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడ్డారు. ఇంట్లో ఉన్న బీరువాలో నుంచి 8 తులాల బంగారు నగలు, 20 తులాల వెండి ఆభరణాలతోపాటు రూ.29 వేల నగదును దోచుకెళ్లారు. మధ్యాహ్న సమయంలో ఇంటి తలుపు తెరిచి ఉండడాన్ని గమనించిన స్థానికులు సాయన్నకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న సీఐ సురేశ్ కుమార్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. క్లూస్ టీమ్‌తో ఆధారాలు సేకరించారు. చోరీ ఘటనపై కానిస్టేబుల్ భార్య భూలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై– 2 రామారావు తెలిపారు.

వేర్వేరు చోట్ల నీటమునిగి ముగ్గురు మృతి

షేక్ మోసిన్(ఫైల్)

నందిపేట్/నవీపేట, మార్చి 23: వేర్వేరు చోట్ల నీటమునిగి ముగ్గురు మృతి చెందిన ఘటన నందిపేట, నవీపేట మండలాల్లో శనివారం చోటు చేసుకున్నది. నందిపేట్ మండలం తల్వేద వాగులో కౌల్‌పూర్ గ్రామ పరిధిలోని ఎన్‌టీఆర్ కాలనీకి చెందిన బండారి రవి (20) స్నేహితులతో కలిసి చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు నీట మునిగి మృతిచెందాడు. డొంకేశ్వర్ గ్రామానికి చెందిన సుంకరి పెద్ద గంగారాం (44) అనే పశువుల కాపరి చెరువులోకి దిగిన పశువులను బయటికి తీసే క్రమంలో ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు. నవీపేట మండల కేంద్రంలోని స్థానిక పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో ఉన్న అలీసాగర్ కాలువలో ప్రమాదవశాత్తు పడి బహదూర్ కాలనీకి చెందిన షేక్ మోసిన్(13) అనే విద్యార్థి మృతి చెందాడు. తోటి విద్యార్థులతో కలిసి కాలువలో స్నానం చేసేందుకు వెళ్లగా ఈత రాక మృతి చెందినట్లు ఎస్సై యాదగిరి గౌడ్ చెప్పారు. మృతుడి తండ్రి హైమద్ ఫిర్యాదు మేరకు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా దవాఖానకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వివాహిత దారుణ హత్య

లాస్య (ఫైల్)

ఆర్మూర్‌టౌన్, మార్చి23: ఆర్మూర్ పట్టణంలో మిట్ట మధ్యాహ్నం వివాహిత దారుణ హత్య కలకలం రేపింది. సంతోషినగర్ కాలనీలో శనివారం మధ్యాహ్నం ఆర్.లాస్య(22)ను గుర్తుతెలియని దుండగులు గొంతు కోసి దారుణంగా హత్య చేశారు. వేల్పూర్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన లాస్యకు రెండు సంవత్సరాల క్రితం ఆర్మూర్‌కు చెందిన రాకేశ్‌తో వివాహం జరిగింది. వీరికి శ్రీలక్షణ అనే ఏడు నెలల పాప ఉన్నది. భర్త మూడు నెలల క్రితం ఉపాధి కోసం దుబాయికి వెళ్లాడు. శనివారం ఉదయం అత్త చిన్నుబాయి జగిత్యాల జిల్లా కోరుట్లలో ఉన్న కూతురి వద్దకు వెళ్లింది. లాస్య మధ్యాహ్నం ఒంటి గంటకు బీడీలు చుట్టేందుకు పక్కింటికి వెళ్లి వచ్చింది. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో పాప ఏకధాటిగా ఏడుస్తుండడంతో పక్కింట్లో ఉంటున్న చిట్టి అనే మహిళ వెళ్లి చూడగా లాస్య రక్తపు మడుగులో పడి ఉన్నది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. లాస్య ఒంటిపై ఉన్న పుస్తెలతాడు, చెవి కమ్మలను దుండగులు ఎత్తుకెళ్లారు. పోలీసులు, క్లూస్ టీం, డాగ్‌స్క్వాడ్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో రవి కుమార్ తెలిపారు.

స్ప్రే షో



నందిపేట మండలం బజార్‌కొత్తూర్‌లో కామదహనం

జిల్లాలో హోలీ వేడుకలు శనివారమే ప్రారంభయ్యాయి. విద్యాసంస్థల్లో చిన్నారులు రంగులు చల్లుకొని సరదాగా గడిపారు. మరోవైపు సార్గమ్మ ఉండే గ్రామాల్లో శనివారం రాత్రి కామదహనం చేశారు. కొన్నిచోట్ల ఆదివారం చేయనున్నారు. హన్సాలో సోమవారం పిడిగుద్దులాట కార్యక్రమం నిర్వహించనున్నారు.